ముఖ్యమంత్రి మానవత్వం

- అర్జీదారులకు ఆపన్న హస్తం - ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 11 మందికి రూ. 34.50 లక్షల ఆర్థిక సాయం

- అర్జీదారులకు చెక్కులను అందచేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ, దీవించిన అర్జీదారులు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ముఖ్యమంత్రి చంద్రగిరి మండలం నారావారిపల్లెకి తన స్వంత గ్రామానికి సంక్రాంతికి విచ్చేసిన సమయంలో ముఖ్య మంత్రిని కలిసిన పలువురు అర్జీదారుల సమస్యలను విని ఆపన్న హస్తం అందిస్తూ 24 గంటల పని దినాల సమయంలోపు 11 మందికి చంద్రగిరి,

2

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 18 జనవరి 2025

8 పేజీలు

బిసి, ఎస్‌సిల సబ్సిడీ రుణాల మంజూరుకు

బ్యాంకర్లు సహకరించాలి

2024-25 వార్షిక ప్రణాళికలో నిర్దేశించిన టార్గెట్లు పూర్తి చేయాలి :కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఎస్సి వర్గాల వారి జీవనోపాధులు మెరుగుపరచడానికి సబ్సిడీతో బ్యాంక్ ఋణాలు మంజూరుకు కృషి చేస్తున్నదని, రుణాల మంజూరులో ప్రభుత్వం సూచించిన మేరకు వందశాతం లక్ష్యాల ను సాధించ డానికి బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొ న్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో బి.సి కార్పొరేషన్, ఎస్ సి కార్పొరేషన్ ఈడిలు బ్యాంకర్‌లతో కలసి జిల్లా కలెక్టర్ స్పెషల్ డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్

2

శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల ఏప్రిల్ నెల కోటా విడుదల

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఏప్రిల్ నెల కోటాను జనవరి 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల రిజిస్ట్రేషన్ కోసం జనవరి 18 నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు జనవరి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం

2లో

వైకుంఠ ద్వార దర్శన ఎస్ఎస్‌డి టోకెన్లు పూర్తి : టిటిడి

8లో

చిత్తూరు సమీపంలో

ఘోర రోడ్డు ప్రమాదం

నలుగురు మృతి – 13 మందికి తీవ్ర గాయాలు

జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం శివారు ప్రాంతం గంగా సాగరం వద్ద గురువారం రాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిచెందగా మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి నుంచి మధురైకి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను టిప్పర్ ఢీకొనడంతో, బస్సు బోల్తా పడి నిర్మాణంలో ఉన్నజాతీయ రహదారి వద్ద కరెంటు స్తంభాన్ని ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. టిప్పర్ వేగంగా వచ్చి బస్సును ఢీకొడంతో బస్సు బోల్తా పడి సుమారు 20 అడుగుల పాటు జారుకుంటూ వెళ్లి రోడ్డు పక్కన్న కరెంట్ స్తంభాన్ని ఢీకొనుంది, వాహన వేగానికి కరెంటు స్తంభం బస్సులోకి చొచ్చుకు వెళ్ళింది.

- వివరాలు మెయిన్‌లో

విహంగాల సోయగాలను

చూద్దాం రండి...

నేటి నుండి పక్షుల పండుగ ● మూడు రోజులు పాటు ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



గత వారం రోజులు నుండి తిరుపతి జిల్లాలోని డీవిసత్రం, సూళ్లూరు పేట, తడ మండలాల్లో జిల్లా అధికారులు పరుగులు తీస్తున్నారు. నాలుగేళ్ల తరువాత ఏర్పాటు చేస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయడానికి స్థానిక ఎమ్మెల్యే విజయ శ్రీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సరికొత్తగా ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసి ఆ మేరకు అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు.

2

చూద్దాం రండి

విశాలాంధ్ర-దొరవారిసత్రం: సుదూర ప్రాంత్రాల నుండి వేలాది మంది పర్యాటకులు కేంద్రానికి వస్తుండటంతో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేస్తున్నారు. అంతర్జాతీయ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న నేలపట్టు పక్షుల కేంద్రంలో విదేశీ విహంగాలను తిలకించేందుకు ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దొరవారిసత్రం మండలంలోని నేలపట్టు, తడ మండలాల్లోని భీములవారి పాళ్లెం, పడవులరేవు, శ్రీసిటీ, అటకానితిప్ప, సూళ్లురుపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడ మైదానంలో పర్యాటకులను ఆకట్టుకునేందుకు పలు రకాల స్టాల్స్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు ఆరు ప్రాంతాలలో ఒకేసారి ప్రారంభించిన్నట్లు అధికారులు తెలిపారు.

ఆసియా ఖండంలోనే సంతానోత్పత్తి కేంద్రంగా పేరుగాంచిన విదేశీ విహంగాల ఆట పట్టు నేలపట్టు కేంద్రంగా మారింది. వేలాది విదేశీ, స్వదేశీ విహంగాలు నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలోని చెరువులో ఉన్న కడప చెట్లపై జత కట్టి ఆపై గూళ్లను నిర్మించుకుని విడిది చేస్తున్నాయి. ఈ విదేశీ విహంగాల రెక్కల చప్పుళ్లకు జన తాకిడి కూడా తోడవడంతో పక్షుల కేంద్రం అంతా కేరింతల శబ్దాలతో నిండిపోతుంది. 18 రకాల వివిధ రకాల పక్షులు చెరువులోని కడప చెట్లుపై జత కట్టి గూళ్లను నిర్మించుకున్నాయి. ఆసియా ఖండంలోని నైజీరియా, బర్మా, బంగ్లాదేశ్, శ్రీలంక, థాయ్‌లాండ్, ఆఫ్ఘనిస్థాన్, కజకిస్తాన్, ఆస్ట్రేలియా తదితర దేశాలు నుండి గూడబాతులు, నత్తగుల కొంగలు, తెల్లకంకణాలు, నీటి కాకులు, తెడ్డుముక్కు కొంగలు, సూదితోక బాతులు, స్వాతిముక్కు కొంగలు తదితర వలస పక్షులు సంతానోత్పత్తి కోసం ఈ పక్షుల కేంద్రానికి వచ్చి 7 నెలలు పాటు ఈ కేంద్రంలో విడిది చేసి గుడ్లు పెట్టి పిల్లలను చేసుకుని తిరిగి ఆపై ఆయా దేశాలకు తిరిగి వెళ్లిపోతాయి.

ముఖ్యమంత్రి మానవత్వం

(మొదటి పేజీ తరువాయి) రామచంద్రపురం, తిరుపతి రూరల్, పులిచెర్ల దొరవారి సత్రం మండలాలకు చెందిన వారికి సుమారు రూ. 34.50 లక్షల ఆర్థిక సాయం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించి తమ మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. పలువురు అర్జీదారులు ఎంతో మంచి హృదయంతో వారిని ఆదుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి చల్లగా ఉండాలని దీవించారు. చెక్కులను తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, జె.సి. శుభం బన్సల్ తో కలిసి అర్జీదారులకు అందజేశారు.సిఎం సహాయనిధి లబ్దిదారులు.లావణ్య భర్త జగదీశ్వర్ రెడ్డి, రామచంద్రాపురం మండలం, సి.రామాపురం గ్రామం తమ కుమారుడు కె. అశ్విక్ రెడ్డికి 13 నెలలు, వెన్నెముక సమస్య వారికి సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద 3 లక్షలు మంజూరు.చంద్రగిరి మండలం ఐతేపల్లి గ్రామానికి చెందిన ఎ. పట్టాభి రెడ్డి కి పెరాలసిస్ సమస్య ఆసుపత్రికి, మందుల ఖర్చులకు లక్ష రూపాయలు మంజూరు నాగరత్నమ్మ చంద్రగిరి మండలం, నారావారి పల్లి గ్రామం తన భర్త అనారోగ్యం, శిథిలావస్థలో ఉన్న ఇల్లు మరమ్మత్తులకు 2 లక్షలు మంజూరు.చంద్రగిరి మండలం ఎ రంగంపేట గ్రామానికి చెందిన సందీప్ రెడ్డికు షుగర్ సమస్య, కాలు సెప్టిక్ అయినందున 3లక్షలు మంజూరు.తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ కి చెందిన ఆర్. రాధా కృష్ణయ్యకు క్యాన్సర్ సమస్య ఆసుపత్రి చికిత్సకు, మందుల ఖర్చు 5లక్షలు మంజూరు.చంద్రగిరి మండలం, కందులవారిపల్లి గ్రామానికి చెందిన వాసుదేవనాయుడు కు బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ ఆర్థిక ఇబ్బందులకు 4 లక్షలు మంజూరు. చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతీ కందులవారిపల్లి గ్రామం కు చెందిన శారద భర్త సుబ్రహ్మణ్యం లివర్ కాన్సర్ తో బాధపడుతున్నారని, ఆస్పత్రి ఖర్చులకు 4 లక్షలు మంజూరుచంద్రగిరి మండలం కందులవారిపల్లె గ్రామానికి చెందిన దామోదర్ నాయుడు ఆర్థిక ఇబ్బందులకు 2 లక్షల మంజూరు.చంద్రగిరి మండలం, మామండూరు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి కుమారుడు గుణశేఖర్ నాయుడుకి ప్రమాదంలో తలకు దెబ్బ తగిలి బ్రెయిన్ సర్జరీ పూర్తి పడకపైనే ఉండడంతో కుటుంబ పోషణ, ఆసుపత్రి ఖర్చులకు 2 లక్షలు మంజూరు చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, కమ్మపల్లి గ్రామం కు చెందిన మనోరంజని తను గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని, ఆసుపత్రి ఖర్చులకు రూ.3.5 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు దొరవారి సత్రం మండలం, పూల తోట గ్రామం, కు చెందిన వి.అరుణ తన భర్త వి.రమేష్ అనారోగ్యంతో మరణించారు. ఆసుపత్రికి దాదాపు 25ల క్షలు ఖర్చు అయిందని, ఆర్థికంగా చాలా చితికిపోయామని కుటుంబ పోషణ కూడా చాలా ఇబ్బం దిగా ఉన్నదని తమ సమస్యను ముఖ్యమంత్రికి తెలియజేయగా సిఎం వెంటనే స్పందించి మెడికల్ బిల్స్ రీయంబర్స్మెంట్ ద్వారా 5 లక్షలు మంజూరు చేసారనీ, సహాయం చేసి మమ్మల్ని ఆదుకుని ఆపన్నహస్తం అందించిన ముఖ్యమంత్రి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అర్జీదారులు తెలిపారు.

బ్యాంకర్లు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వర్గాల జీవనోపాధులు మెరుగుపరచే దిశగా బిసి, ఎస్ సి కార్పొరేషన్ లతో పాటు ఈబిసి, రెడ్డి, కమ్మ, కాపు, బ్రాహ్మణ, వైశ్య , క్షత్రియ కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీతో ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందని, ఆ మేరకు జిల్లాలోని బ్యాంక్ లకు రుణాల మంజూరులో లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. స్వయం ఉపాధి, జెనెరిక్ మందుల షాప్ లు ఏర్పాటు, ఎంఎస్ఎంఈ కింద ఈ ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రుణాల మంజూరులో అర్హతలను పూర్తిగా పరిశీలించాలన్నారు. బిసి లకు జెనెరిక్ మందుల షాపుల ఏర్పాటుకు, కాపులకు ఎంఎస్ఎంఈల కింద రుణాల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎం ఎస్ ఎం ఈ కింద ప్రతి యూనిట్ లో 3 నుండి 5 మంది సభ్యులు ఉండేలా చూడాలన్నారు. జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి అర్హులను గుర్తించి ఋణాలు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ సబ్సిడీని 3 శ్లాబ్ లు గా విభజించి రాయితీ అందించబడుతుందన్నారు. స్వయం ఉపాధి కింద బిసి, ఎస్‌సిలకు వ్యవసాయం, పశు పోషణ, మోటార్ వాహనాల విభాగం, పరిశ్రమల స్థాపన, వ్యాపారం, ఇతర సేవలకు రుణాల మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో బిసి కార్పొరేషన్ తో పాటు ఈబిసి, రెడ్డి, కమ్మ, కాపు, బ్రాహ్మణ, వైశ్య మరియు క్షత్రియ కార్పొరేషన్ ల 2,800 యూనిట్లు, ఎస్. సి కార్పొరేషన్ ద్వారా 678 యూనిట్ల మంజూరుకు జిల్లాలోని బ్యాంకర్ లకు బ్యాంకుల వారీగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విషయంలో బ్యాంకర్ లు చొరవ చూపాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాల అమలుకు తద్వారా ఆర్థిక అసమానతల తొలగింపుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న పథకాలకు బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తో రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బిసి, ఎస్సి కార్పొరేషన్ ఈడి లు శ్రీదేవి, రాజ్యలక్ష్మి, ఎల్‌డిఎం హరీష్, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, డిఎల్‌డిఓ రవికుమార్, వివిధ బ్యాంక్ ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల ఏప్రిల్ నెల కోటా విడుదల

(మొదటి పేజీ తరువాయి) 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి. జనవరి 21న ఆర్జిత సేవా టికెట్ల విడుదలకల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లు మరియు ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాల ఆర్జిత సేవా టికెట్లను జనవరి 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.జనవరి 21న వర్చువల్ సేవల కోటా విడుదల వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన ఏప్రిల్ నెల కోటాను జనవరి 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.జనవరి 23న అంగప్రదక్షిణం టోకెన్ల ఏప్రిల్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జనవరి 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన ఏప్రిల్ నెల ఆన్ లైన్ కోటాను జనవరి 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయను ంది. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోట వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా మార్చి నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను జనవరి 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.జనవరి 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలఏప్రిల్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను జనవరి 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల తిరుమల, తిరుపతిలలో ఏప్రిల్ నెల గదుల కోటాను జనవరి 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఈ నెల 27వ తారీఖున శ్రీవారి సేవ సాధారణ, నవనీత, పరకామణి సేవ కోటాలు ఉదయం 11, మ.12 మరియు మ. 01గంటలకి యధాప్రకారం విడుదల చేస్తారు. https:// ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

ఫిబ్రవరి 4న తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో రథసప్తమి

- జనవరి 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర -తిరుపతి: ఫిబ్రవరి 4వ తేదీన రథసప్తమి పర్వదినం సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు ఏడు ప్రధాన వాహనాలపై ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు.ఉదయం 7 నుండి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు హంస వాహనం, ఉదయం 10 నుండి 11 గంటల వరకు అశ్వ వాహనం, ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు గరుడ వాహనంపై విహరించి భక్తులను కటాక్షించనున్నారు. మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు చిన్నశేష వాహనం, సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు చంద్రప్రభ వాహనం, రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు గజ వాహనంపై దర్శనమిస్తారు.కాగా సాయంత్రం 3.30 నుండి 4.30 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలోని శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిత కల్యాణోత్సవం, కుంకుమార్చన, బ్రేక్ దర్శనం, ఊంజల సేవలను టీటీడీ రద్దు చేసింది. శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం పక్కన గల శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామివారు అశ్వవాహనాన్ని అధిష్ఠించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.జనవరి 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని జనవరి 28వ తేదీ ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు.

శెట్టిపల్లిలో మౌళిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయండి : కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి: నగరపాలక సంస్థ పరిధిలోని శెట్టిపల్లి లో రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణం, త్రాగునీటి సరఫరా వంటి మౌళిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం శెట్టిపల్లి, ఉప్పరపాలెం తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, రోడ్లు తదితరాలను ప్రజారోగ్య, ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. రోడ్లు సరిగా లేవని, మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని, త్రాగునీరు నిర్దిష్ట సమయంలో వదలడం లేదని ప్రజలు కమిషనర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శెట్టిపల్లి, ఉప్పరపాలెంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. మురుగునీటి కాలువలు శుభ్రం చేసి, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు చేపట్టి, ఒక నిర్దిష్ట సమయంలో త్రాగునీరు సరఫరా చేయాలని అన్నారు. రోడ్లు కూడా గుంతలు లేకుండా పూడ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఉప్పరపాలెం ప్రజలకు త్రాగునీరు సరఫరా అయ్యేందుకు తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటియుసి

డబుల్ డ్యూటీలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి - ఎస్ఈకి వినతి పత్రం సమర్పించిన నాయకులు

విశాలాంధ్ర -తిరుపతి : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇదే డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లు వాచ్ మెన్లు ఇతరులు వారి డ్యూటీలు చేసుకుంటూనే అదనంగా విద్యుత్ మీటర్ బిల్లులు కూడా చేస్తున్నారని అందువల్ల విద్యుత్ మీటర్ రీడర్ లు కు ఉపాధి తగ్గిపోతోందని ఇదే వృత్తిని నమ్ముకుని మీటర్ రీడింగ్ చేస్తున్న కార్మికులకు తక్కువ మీటర్లు కేటాయిస్తున్నారని దీనివల్ల వీరి ఆదాయం తగ్గిపోతుంది అని ఇలా డబల్ డ్యూటీలు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆధారాలతో సహా వివరాలతో కూడుకున్న వినతి పత్రాన్ని సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ సురేంద్ర నాయుడుకి మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్దన్ నాయుడుకు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు విద్యుత్ మీటర్ రీడర్ల గౌరవ అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి ఏఐటీయూసీ తిరుపతి నగర కార్యదర్శి యన్ డి రవి విద్యుత్ మీటర్ రీడర్ నాయకులు వర్మ. మరియు రమేష్ లు తో కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా జరుగుతున్న విషయాలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది ఇలా డబల్ డ్యూటీలు ఇవ్వడం వల్ల కాంట్రాక్టర్లు చాలా లాభపడతారని ఈఎస్ఐ పీఎఫ్ చెల్లించాల్సిన అవసరం లేకుండా ఉంటుందని అలా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తూ కార్మికుల కలుపులు కొడుతున్నారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారుఓపికగా విన్న ఎస్ ఇ ఇలా రెండు డ్యూటీలు చేయడం చాలా తప్పు వివరాలు సేకరించి కచ్చితంగా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఖచ్చితంగా పోరాట కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతుంది అని నాయకులు తెలియజేశారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా గూడూరు నియోజవర్గ ప్రజలకు 50 లక్షల రూపాయలకు పైగా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు . గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 8 లక్షల రూపాయల సీఎం సహాయ నిధిని లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందజేశారు .ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వీలైనంత ఎక్కువ మందికి పేదలకు ఆర్థిక సహాయం వచ్చేందుకు తాను వ్యక్తిగతంగా కృషి చేస్తున్నాను అని తెలిపారు . వాకాడు మండలానికి చెందిన గౌతం తల సేమియా వ్యాధితో బాధపడుతూ ఉండడంతో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి దేవి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆమె చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఏడు లక్షల రూపాయలు గౌతమ్ కుటుంబానికి అందినందుకు భువనేశ్వరి కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర - పెద్దపంజాణి : గృహ నిర్మాణ పనుల ప్రగతి గురించి పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఉపాధి హామీ సిబ్బందితో, వెలుగు సీసీలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఇంకా పూర్తి కావాల్సిన వివిధ స్టేజీల్లో ఉన్న గృహాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, లబ్ధిదారులకు అవగాహన కలిగించి, గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో బాలాజీ సూచించారు. మండలంలో 1612 గృహాలకు గానూ, 1295 గృహాలు పూర్తి అయినాయని, ఇంకా 381 గృహాలు పూర్తి చేయాల్సి ఉందని, బేస్మెంట్ లెవెల్ లో 62 పనులు, లింటెల్ లెవెల్ లో 71, రూఫ్ లెవెల్ లో150, రూఫ్ కంప్లీషన్ స్టేజ్లో 97 గృహాలు ఉన్నాయని ఎంపీడీవో తెలిపారు క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణ పనులను ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా పర్యవేక్షించాలని ఎప్పటికప్పుడు బిల్లులు అప్లోడ్ చేయాలని ఎక్కడా బిల్లుల చెల్లింపులో ఆలస్యం ఉండరాదని ఆయన తెలిపారు హౌసింగ్ ఇంజనీర్ ఇంచార్జ్ బాలచంద్ర, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ హేమలత ఉపాధి హామీ ఏపీవో మురుగేషన్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నాగమణి హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటరమణారెడ్డి దేవేంద్ర విజయలక్ష్మి, రెడ్డి పల్లవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

-ఎంవీఐ దామోదర్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వాహన చోదకులు రహదారి నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదరనాయుడు విజ్ఞప్తి చేశారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయన శ్రీకాళహస్తి ఎంవీఐ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదరనాయుడు మాట్లాడుతూ... వచ్చే నెల 15వ తేదీ వరకు రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసోత్సవాలు పురస్కరించుకుని శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి వారి పరిధిలో అన్ని మండల కేంద్రాలలో బ్యానర్లను ప్రదర్శించడం జరిగిందన్నారు. శ్రీకాళహస్తి పరిధిలో గల ఆరు మండలాల్లో గత ఏడాది జనవరి నుంచి డిసెంబరు వరకు 158 ప్రమాదాలు జరిగాయన్నారు. ఈ ప్రమాదాల్లో 75 మంది చనిపోయారన్నారు. ఇవే ప్రమాదాల్లో 179మంది గాయపడ్డారన్నారు. 40 శాతం ప్రమాదాలు కేవలం ద్విచక్ర వాహనదారులే అన్నారు. హెల్మెట్ లేకుండా, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, సెల్ ఫోన్ వాడుతూ వాహనాన్ని నడపడం వలన జరుగుతున్నాయన్నారు. వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనాలు నిర్లక్ష్యంగా నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమ, నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరాలన్నారు.

వాయులింగేశ్వరుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరుని శుక్రవారం గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడండ వెంకట్రావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, పీఆర్వో రవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా సంకట చతుర్దశి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో వెలసిన అంజంజి గణపతి సన్నిధిలో శుక్రవారం సంకట చతుర్దశి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంజంజి గణపతి స్వామికి విశేష అలంకరణలు చేశారు. వివిధ రకాల పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. అదేవిధంగా కలశ పూజ చేసి పూర్ణాహుతి సమర్పించారు. పలువురు భక్తులు ఈ పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజాది కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చక ఎస్.ఎం.కె శ్రీనివాస్ గురుకుల్, ఏఈవో లోకేష్ రెడ్డి, ఆలయ తనిఖీదారు హరి యాదవ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏబిసి వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం

– తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్

విశాలాంధ్ర - గూడూరు : ఏబీసీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అనేక రాష్ట్రాలు ఏబీసీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ వెల్లడించారు గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ నిరసన కార్యక్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అంటరానితనం ఎక్కువగా ఉన్నదని కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత అన్ని వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించిందని గుర్తు చేశారు ఇటీవల కోర్టు ఏ బి సి వర్గీకరణ పై తీర్పు ఇచ్చిందని అనేక రాష్ట్రాలు దీని పట్టించుకోలేదని అయితే మన రాష్ట్రం ఏకసభ్య కమిషన్ వేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన

అంబికా దర్బారు బత్తి అంబికా కృష్ణ

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండలంలోని రాయల చెరువు వద్ద వెలసిన శ్రీ శక్తి పీఠాన్ని ప్రముఖ అగరుబత్తి అంబికా దర్బార్ బత్తి ఉత్పాదకులు అంబికా కృష్ణ శుక్రవారం సందర్శించారు. వీరికి పీఠం మేనేజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ సాదర స్వాగతం పలికారు, ఆస్థాన పండితులు రమేష్ శర్మ పీఠం విశిష్టత దేవతల గురించి తెలియజేసి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి, శ్రీ శక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతీ స్వామిని వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠ ప్రతినిధులు, అంబికా అగర్బత్తి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ

- బిల్డింగ్ వర్క యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీరాములు

విశాలాంధ్ర-వెంకటగిరి: భవన నిర్మాణ కార్మికుల నియోజకవర్గం మహాసభ ఘనంగా జరుపుకోవడం జరిగింది పాత బస్టాండ్ దగ్గర నుండి ర్యాలీగా వచ్చి అంకమ్మ గుడి దగ్గర భవన నిర్మాణ కార్మికుల మహాసభ జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు గత ప్రభుత్వం పక్కదారి పట్టించి జీవో నెంబర్ 17 తెచ్చి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేరు పెట్టి కోట్లాది రూపాయల దారి మళ్ళించడం జరిగింది అనేక తపాలుగా పోరాటాలు చేసిన జగన్ ప్రభుత్వం ఏమాత్రం కార్మికుల సమస్యల పట్టకపోగా సంక్షేమ పడు నిధులు పక్కదారి పట్టించడం జరిగింది నూతనంగా వచ్చిన వడ్డీ ప్రభుత్వం టిడిపి అండ్ కూటం ప్రభుత్వం పాదయాత్ర చేసేటప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పవన్ కళ్యాణ్ మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆరు నెలల కాలం నడుస్తున్న ఇంతవరకు సంక్షేమ పడుతున్న చేయకపోగా మాటలతోటాలే పేలుతున్నాయి తప్ప భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పట్టలేదా ఈరోజు రాష్ట్రంలో 42,000 క్లైమ్స్ పెండింగ్లో ఉన్నవి అవన్నీ పరిష్కారం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం ఇతర రాష్ట్రాలలో సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకు క్రమము తప్పకుండా సంక్షేమ పథకాలు కార్మికులకు అందుతున్నాయి కొన్ని రాష్ట్రాల్లో 60 సంవత్సరాల దాటిన కార్మికులకి టెన్షన్ ఇస్తున్నారు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వ కార్యక్రమాలకు వాడుకోరాదని ఆ నిధులు కార్మికులకే చెందే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ రాష్ట్రములో 22 లక్షల పైచిలుకమంది లేబర్ ఆఫీసులో గుర్తింపు కార్డులు తీసుకోవడం జరిగింది. వారిని ఆదుకునే 2014లో టిడిపి ప్రభుత్వం వచ్చినప్పుడు భవన నిర్మాణ కార్మికులకు పనిముట్లు అందజేశారు అవి ఇంకా లేబర్ ఆఫీసులో కొన్ని మిగిలిపోయాయి మళ్లీ మీ ప్రభుత్వం వచ్చినది కాబట్టి వెంటనే లేబర్ మినిస్టర్ ఫోన్ చేసుకొని లేబర్ ఆఫీసులతో మాట్లాడి భవన నిర్మాణ కార్మికుడిగా ఎవరైతే నమోదు చేసుకున్నారో వారికి ఆ పనిముట్లు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాల కలుపుకొని ప్రభుత్వ కార్యాలయంలో ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బాలకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి జాన్ ఏఐవైఎఫ్ నియోజ కవర్గ కార్యదర్శి జై కృష్ణ భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ నాయకులు వరుణ్ రామకృష్ణ తిరుమల గురువారెడ్డి సుబ్బారావు బాలాజీ మురళి పూజారి వెంకటరత్నం రామాంజనేయులు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రిని కలిసిన పుంగనూరు జనసేన నాయకులు

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను శుక్రవారం రోజున జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ కలవడం జరిగింది. ఆయన పుంగనూరు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై మంత్రికి వివరించినట్లు తెలియజేశారు. అలాగే నియోజవర్గంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నామినేట్ పోస్టుల అంశంపై కూడా మాట్లాడడం జరిగిందన్నారు అంతేగాక నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేసే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని మంత్రి సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల్ కుమార్ పాల్గొన్నారు.

జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో పుత్తూరు స్కాట్స్ అండ్ గైడ్స్

విశాలాంధ్ర-పుత్తూరు: జాతీయ రహదారి భద్రత మాసోత్సవం 2025 సందర్భంగా పుత్తూరు ఆర్టీవో ఆఫీస్ నందు జరిగిన భద్రత గురించి సేఫ్టీ ఫ్రీక్వెన్సీ ప్రమాదాల గురించి వాటిని ఎలా నిర్మూలించాలి ఏ విధంగా అవగాహన కల్పించాలి ప్రజల్లో తగు సూచనలు అవగాహనలు కల్పించే విధంగా అందరిలోనూ భద్రత ప్రయాణాన్ని కల్పించడంపై విద్యార్థులకు ప్రత్యేక కరపత్రాలు తో శిక్షణ మరియు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కాట్ అండ్ గైడ్స్ సంబంధించి ఈ కార్యక్రమంలో స్కాట్స్ అండ్ గైడ్స్‌కి సంబంధించి జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు, స్కాట్ మాస్టర్ అశోక్, గైడ్స్ లీడర్ లీడర్ శైలజ, భూలోకేశ్వరి జడ్పీ గర్ల్స్ హై స్కూల్, గేట్ పుత్తూరు జడ్పీ హైస్కూల్ నారాయణవరం జడ్పీ హైస్కూల్ గర్ల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారిపై గుంతలు పూడ్చరూ...!

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఇటీవల వరదలకు రహదారుల పై ఏర్పడిన గుంతలు పూడ్చాలంటూ వాహన చోదకులు డిమాండ్ చేస్తున్నారు.మండలంలోని తిరుపతి రహదారి ఎర్రగుంట పల్లి కనుమ వద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉంది.ఆలాగే పాతగుంట పరిధిలో రహదారి లో వంక నీరు కోతకు గురై వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని చెబుతున్నారు. ఈ గుంతల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అదే రహదారిలో మండల, జిల్లా స్థాయి అధికారులు నిత్యం ప్రయాణిస్తున్న సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వచ్చిపడుతున్నాయి.సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి రహదారిపై గుంతలు పూడ్చి సమస్య పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

ప్రజలకు అవగాహన కలిగించాలి ఎంపీడీవో

విశాలాంధ్ర-పెద్దపంజాణి: జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, ప్రజలకు హెల్మెట్ వాడకంలో అవగాహన కలిగించాలని, ఎవరు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించారాదని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో బాలాజీ తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా రహదారి సూత్రాలను పాటిస్తూ హెల్మెట్ ధరించి నడపాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో ఈ మేరకు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, తప్పనిసరిగా ప్రభుత్వ ఆదేశాలను అందరూ పాటించాలని తెలిపారు.

సురుటుపల్లి ఆలయంలో

ఘనంగా ఆరవ సంవత్సర అభిషేకం

విశాలాంధ్ర-సత్యవేదు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయంలో ఆరవ సంవత్సర అభిషేకం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆలయంలో శ్రీసర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వరస్వామి వారికి కుంభాభిషేకం జరిగి ఆరు సంవత్సరాల పూర్తయిన నేపథ్యంలో సంవత్సర అభిషేకం కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు కార్తికేసన్ ఆధ్వర్యంలో చెన్నైకి చెందిన చంద్రశేఖర్ గురుక్కల్ తో పాటు వారి శిష్య బృందం 11 మంది సంవత్సరాభిషేక క్రతువులను నిర్వహించడం జరిగింది.ఆలయ కార్యనిర్వహణఅధికారిని లత పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం 7:00 గం.లకు విఘ్నేశ్వర పూజ,రుద్రపారాయణంతో ప్రారంభించి తదుపరి 10:00 గం.లకు ఏకాదశి రుద్రహోమం, మధ్యాహ్నం 1:00 గం.లకు పూర్ణాహుతి, కలశాభిషేకం,రుద్ర త్రిశక్తి అర్చనలు కన్నుల పండుగగా నిర్వహించారు.తదుపరి మధ్యాహ్నం 02:00 గం.లకు మహాదీపారాధన కార్యక్రమం పూర్తయిన తర్వాత భక్తులకు ప్రసాదం వినియోగం చేయడం జరిగినది. ఈ క్రమంలో సత్యవేడుకు పట్టణానికి చెందిన పరమశివం(భాషా), తిరునీలకంఠన్ సోదరులు ఆరవ సంవత్సర అభిషేక కార్యక్రమానికి ఉదయదారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆగమ పాఠశాల వేద పండితులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో నేదురుమల్లి భేటీ

విశాలాంధ్ర-వెంకటగిరి: నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద ని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు.

20న చిత్తూరు, పుత్తూరులో జాబ్ మేళా

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు, పుత్తూరు ప్రాంతాల్లో ఈ నెల 20 తేదిన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడాఫ్ డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా జనవరి నెల 20వ తేదిన సోమవారం చిత్తూరులోని స్థానిక టిటిడిసి ట్రైనింగ్ సెంటర్, పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నందు నిర్వహించే జాబ్ మేళాలని ఉద్యోగ అర్హత కలిగిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇందులో దాదాపు 6 కంపెనీలు విచ్చేయుచున్నట్లు తెలిపారు. కనీస విద్యార్హత 10వ తరగతి నుండి డిగ్రీ ఫెయిల్, పాస్అయిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలమధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు సినిమాకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: చిత్తూరు రూపేష్- 9160940471, లోకేష్- 9963561755, పుత్తూరు రసూల్- 6300954441, ధనుంజయులు- 7993502145 లను సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రతి మూడవ శనివారం

'పరిశుభ్రంగా మన పరిసరాలు'

స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ పై అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన తిరుపతి జిల్లాలో ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ ను నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా, మండల స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేసారు. స్వచ్ఛాంధ్ర - స్వచ్ దివస్ కార్యక్రమం నిర్వహణపై శుక్రవారం ఉదయం స్థానిక కల్లెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నుండి జిల్లా అధికారులు, మునిసిపల్ కమీషనర్ లు, మండల స్థాయి అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేకమైన పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించాలని, స్వచ్చాంధ్ర - స్వచ్ దివస్ కార్యక్రమం లో భాగంగా ఏప్రిల్ 2025 లోపు ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించేలా చేయడం, అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. నూతన సంవత్సరంలో క్లీన్ స్టార్ట్ అనే థీమ్ మన ఇల్లు, మన ఆఫీసు, సచివాలయాలు, బస్టాండ్లు, పరిసరాల పరిశుభ్రత పాటించడం చేయాలని అన్నారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం, సచివాలయాలు, గ్రామాలనందు చెత్త కుప్పలు లేకుండా తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం పరిశుభ్రత పనులు చేసి, ప్రజలకు పరిశుభ్రతపైన అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యవంతులు చేస్తూ మానవహారం తదితర ఏర్పాటు చేయాలని, చెత్తకుప్పలను తొలగించి ఆ స్థలంలో చెట్లు నాటే కార్యక్రమం చేయాలని సూచించారు. మురుగు కాలువలను శుభ్రం చేయించాలని, ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరుగా పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని, కాలువల్లో వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ నందు మున్సిపల్ కమీషనర్ లు, ఆర్డిఓ లు, పంచాయతీ రాజ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

విశాలాంధ్ర-రామకుప్పం: చిత్తూరు జిల్లా సంయుక్త కలెక్టర్ విధ్యా ధరి శుక్ర వారం మండలానికి విచ్చేశా రు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి తదితరులు మర్యాద పూర్వకంగా కలసి మండల పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులు గత ప్రభుత్వ హయాంలో హడావుడిగా చేపట్టిన డ్రోన్ సర్వే వల్ల భూ యజమాని కి తెలియకుండానే సర్వే నెంబర్లు మార్పు విస్తీర్ణం, సరిహద్దులు తారుమారు తదితర అవకతవకలపై ఆమెకు వివరించారు. అదేవిధంగా ఇప్పటికే గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో భారీ ఎత్తున రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యల పై అర్జీల రూపంలో అధికారులకు సమర్పించడం జరిగిందని ఆమె దృష్టికి తీసుకెళ్లడంతో రైతుల సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించారని వారి తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, చిన్నికృష్ణ, చలపతి, నందా రెడ్డి, బాలు, సుబ్రహ్మణ్యం, మరియు ఆర్డీవో శ్రీనివాసరాజు, తహసీల్దార్ బాబు, ఉప తహసీల్దార్ బాలాజీ, మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

20 నుంచి జీ తెలుగులో మంతెన సత్యనారాయణ రాజు

'ఆరోగ్యమే మహాయోగం'

విశాలాంధ్ర-తిరుపతి: ఈనెల 20వ తేదీ నుంచి ప్రముఖ ఆరోగ్య సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు అందించే ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమం జీ తెలుగులో పునః ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్య సలహాలు, సూచనలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకునే సమగ్ర సమాచారం అందించే కార్యక్రమంగా పేర్కొన్నారు. 1278 ఎపిసోడ్లు సుదీర్ఘకాలం పాటు ప్రసారమైన ఆరోగ్యమే మహాయోగం అశేష ప్రేక్షకాదరణ అందుకుందన్నారు. మరింత సమగ్ర సమాచారం, సరికొత్త సందేహాలు, సలహాలతో ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించనుండగా ప్రముఖ ఆరోగ్య సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు ప్రేక్షకుల సమస్యలు, సందేహాలకు సరైన సలహాలు అందిస్తారన్నారు. సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, శారీరక, మానసిక ఆరోగ్యానికి జీవన శైలిలో చేసుకోదగిన సూచనలు ఈ కార్యక్రమం ద్వారా పొందవచ్చన్నారు. జీ తెలుగు అందిస్తున్న ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమాన్ని తప్పక చూడా లన్నారు.

ప్రాథమిక దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే నివారణ సాధ్యం

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాగసుధ

- స్విమ్స్ ఆధ్వర్యంలో నారాయణవనంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే పూర్తిగా నివారణ సాధ్యమవుతుందని నారాయణవనం వైద్యాధికారి డాక్టర్ రాగసుధ తెలిపారు. స్విమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణ వనం పిహెచ్సి పరిధిలోని తుంబూరు, పాలమంగళం గ్రామాల్లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాగసుధ మాట్లాడుతూ పింక్ బస్సులో మహిళలు, పురుషులకు బిపి, షుగర్ పరీక్షలతోపాటు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కోనేటి సుమన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా జరుగుతున్న మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపిడిఓ శేఖర్ మాట్లాడుతూ జనవరి 20న అరణ్యం కండ్రిగ, కీలగరం, జనవరి 21న కాశిమిట్ట, వెంకటకృష్ణ పాలెం, జనవరి 23న భీమునిచెరువు, నారాయణవనం-3, జనవరి 24న ఎరికంబట్టు, నారాయణవనం-2, జనవరి 27న కొండలచెరువులో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు జరుగుతా యన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు మధుసూదన్ రెడ్డి, దివాకర్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు సాయిరవి, రాజారెడ్డి, నాగూరు, అమ్ములు, పంచాయతీ కార్యదర్శులు బాలాదిత్య, గీత, స్థానిక నాయకులు భాస్కరన్, సుబ్రహ్మణ్యం, మునిసురేష్, పరంధామరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఎంల్ హెచ్ పిలు లావణ్య, జ్యోతి, ఏఎన్ఎంలు శరణమ్మ, కాటమ్మ, స్థానిక వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 17 నుంచి తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు

విశాలాంధ్ర-తిరుపతి: ఫిబ్రవరి 17 నుంచి 19 వరకు తిరుపతి కేంద్రంగా అంతర్జాతీయ దేవాలయాల సదస్సు, ఎక్స్‌పో (ఐటిసిఎక్స్) నిర్వహించినట్లు టెంపుల్ కనెక్ట్ వ్యవస్థాపకుడు గిరేష్ కులకర్ణి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ 2023లో మొదటి సదస్సు నిర్వహించామని, రెండు సదస్సును ఫిబ్రవరి 17 నుండి 19, 2025 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయ నగరమైన తిరుపతిలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. టెంపుల్ కనెక్ట్ (ఇండియా) ద్వారా అభివృద్ధి చేయబడిన ఐటిసిఎక్స్, ప్రపంచవ్యాప్తంగా దేవాలయాల సమగ్ర నిర్వహణకు ప్రత్యేకంగా అంకితమైన ప్రపంచంలోని మొట్టమొదటి ప్రతిష్టాత్మక వేదికగా ఇది నిలుస్తుంది, ఇది ఆలయ ఆర్థిక వ్యవస్థ, పరిపాలన, కార్యకలాపాలు, పురోగతిలో శ్రేష్ఠతను సాధికారపరచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ మద్దతుతో, ఆలయ పర్యాటకం, తీర్థయాత్ర పర్యావరణ వ్యవస్థను పెంపొందించడంలో ఈ సమావేశం పరివర్తనాత్మక పాత్ర పోషిస్తుంది. మూడు రోజుల పాటు హిందూ మతం, జైన మతం, సిక్కు మతం బౌద్ధమతం నుండి దేవాలయాల అధిపతులు, ట్రస్టీలు, నిర్వాహకులతో సహ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆలయ నిర్వహణ బృందాల మధ్య జ్ఞానం, విలువైన పరిజ్ఞానంను సజావుగా మార్పిడి చేయడానికి ఐటిసిఎక్స్ ఒక డైనమిక్ ఫోరమ్‌ను నిర్మిస్తుందన్నారు. ఈ సంవత్సరం 58o దేశాల నుండి 1,580 కంటే ఎక్కువ దేవాలయాలు (1,200 మంది భౌతికంగా పాల్గొంటారు, దాదాపు 351 మంది ఆన్‌లైన్‌లో పాల్గొంటారు) మరియు హైబ్రిడ్ ఫార్మాట్‌లో 2,400o ప్రతినిధులు పాల్గొంటారున్నారు. ఇందులో పాల్గొన్న వాళ్ళు జన్వ జనవరి 31 తేదీ లోపు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రిజిస్టర్ కౌన్సిల్ చైర్మన్ ప్రసాద్ లాడ్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ హెచ్చరికలు భేఖాతరు.. యథేచ్ఛగా ఆక్రమణ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని వేణుగోపాల పురం రెవెన్యూ లెక్కదాఖలలోసర్వే నెంబర్ 220 లో ప్రభుత్వ భూమి అందులో ఎవరూ ఆక్రమణలకు పాల్పడకూడదని రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం కొందరు కబ్జాదారులు యంత్రాలు ఉపయోగించి చదును చేసారని స్థానికులు చెప్పారు. ఇదే విషయమై స్థానికులు తహసీల్దార్ రమేష్ బాబుకు ఫిర్యాదు చేశామని తెలిపారు. రెవెన్యూ శాఖ హెచ్చరికలు వున్నా కబ్జాలకు పాల్పడడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గులు పోటీలు

విశాలాంధ్ర-వాకాడు: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రావిగుంటపాలెం గ్రామంలో మహిళలకు ముగ్గులు పోటీలు యువతకు గ్రామీణ క్రీడ పోటీలను నిర్వహించారు. రావిగుంటపాలెం గ్రామంలో శుక్రవారం రావిగుంటపాలెం యూత్ పృథ్వి, హరి, జయంత్, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మహిళకు రంగవల్లి పోటీలు, చిన్నారులకు మ్యూజికల్ చైర్, బాస్కెట్బాల్, కబడ్డీ, త్రోబాల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు రాయిగుంటపాలెం టిడిపి నాయకురాలు చిరంజీవమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ ఒక్క చోట చేరి కలసికట్టుగా ఆటపాటలతో ఐకమత్యంతో జీవించాలని పండగలు ముఖ్య ఉద్దేశం అని సంక్రాంతి పర్వదినాన ఆటల పోటీలను అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులకు ఆటల పోటీలలో ముగ్గుల పోటీలలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు, పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని చిరంజీవమ్మ అన్నారు.

ఇన్‌చార్జీ ఎంపీడీవోని కలిసిన నేతలు

విశాలాంధ్ర-రామకుప్పం: మండల ఇంచార్జ్ ఎంపీడీవో గా మురళీధర్ రెడ్డి బాధితుల స్వీకరించారు ఈ సందర్భంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనకు దుశ్శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఇప్పటి వరకు ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీకాంత్ ఐదు నెలలు సెలవుపై వళ్ళడంతో ఉన్నతాధికారులు మురళీధర్ రెడ్డిని ఇన్చార్జి ఎంపిడిఓగా బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రజలు ,ప్రజా ప్రతినిధులు పరస్పర సహకారాలు అందించాలని కోరారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, చిన్నికృష్ణ చలపతి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మొదలుకానున్న రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి: జెసి విద్యాధరి

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలో త్వరలో మొదలు కానున్న భూముల రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ విధ్యాధరి అధికారులకు ఆదేశించారు శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రీ సర్వేను ప్రతి ఒక్కరూ సమన్వయం చేసుకుంటూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేదిశగా పని చేసి రైతులకు అండగా ఉండాలని అదేవిధంగా రైతుల కు సంబంధించిన భూమి సర్వే నిర్వహించే సమయంలో వారికి సమాచారం అందించాలని సూచించారు కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసరాజు, తహసిల్దార్ బాబు, డిటి బాలాజీ, మరియు వీఆర్వో లు సర్వేయర్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్

విశాలాంధ్ర-పుత్తూరు: దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశముల మేరకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ప్రతినెలా మూడో శనివారం నిర్వహించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పుత్తూరు పట్టణం నందు "న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అను థీమ్ తో పలు రకాల పారిశుధ్య కార్యక్రమాలు అనగా మాస్ క్లీన్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచుకోవడం చెత్త కుప్పలను మరియు కాలువల నందు బ్లాక్స్ తొలగించడం, రోడ్ కి ఇరు వైపులనున్న పిచ్చి మొక్కలను తొలగించడం మరియు పట్టణం లోనున్న పబ్లిక్ టాయిలెట్స్‌ను శుభ్రపరచుకోవడం, పురపాలక సంఘ కార్యాలయము నందు పై విషయమై ప్రతిజ్ఞ్య కార్యక్రమాలను నిర్వహించుచున్నట్లు పుత్తూరు మునిసిపల్ కమీషనర్ ఎం.మంజునాథ్ గౌడ్ తెలియజేసారు.

రాష్ట్ర పండుగలా ఫ్లెమింగో ఫెస్టివల్ 2025

- చెంగాలమ్మ దేవస్థానం నుండి ప్రారంభం కానున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ర్యాలీ

- ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ పాల్గొంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. 18 నుండి 20వ తేదీ వరకు నిర్వహించునున్న ఫ్లెమింగో ఫెస్టివల్ -2025 పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల, సూళ్లూరుపేటలో..

మొదటి రోజు:

జనవరి 18, 2025 కార్యక్రమ వివరాలు ఉదయం సూళ్లూరుపేట నందు వెలసి ఉన్న చెంగాలమ్మ దేవస్థానం నుండి ఊరేగింపుతో ప్రారంభం కానున్న ఫ్లెమింగో ఫెస్టివల్ అనంతరం బెలూన్ విడుదల పూజా కార్యక్రమం, అథ్లెట్ల పరిచయం, ఎగ్జిబిషన్ స్టాల్స్ సందర్శన, ఉదయం 10 గంటలకు జ్యోతి ప్రజ్వలన, లోగో ఆవిష్కరణ, నృత్య ప్రదర్శనలు, పక్షి శాస్త్రవేత్తల ద్వారా విద్యా సందేశం, తదుపరి ముఖ్య అతిథి వారి సందేశం, క్రీడా పోటీలు సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు, సాయంత్రం 5 నుండి 7 వరకు సాంప్రదాయ సంస్కృతి యొక్క వేడుకలు, రాత్రి 7 గంటల నుండి ప్రముఖ కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడును.

రెండవ రోజు :

జనవరి 19, 2025 కార్యక్రమ వివరాలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు క్రీడా పోటీలు సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు, సాయంత్రం 5 నుండి 7 వరకుసాంప్రదాయ సంస్కృతి యొక్క వేడుకలు రాత్రి 7 గంటల నుండి ప్రముఖ కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడును.

3వ రోజు:

జనవరి 20, 2025 ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాంప్రదాయ వంటల పోటీలు, సా 4 గంటల నుండి 5 గంటల వరకు ముగింపు వేడుక, 5 గంటల నుండి 7 గంటల వరకు సాంప్రదాయ సంస్కృతి యొక్క కమ్యూనిటీ వేడుక, 7 గంటల నుండి ప్రముఖ కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు. జనవరి 18 నుండి 20 వరకు జరుగు అదనపు కార్యకలాపాలు: నేలపట్టు మరియు అటకానితిప్ప వద్ద పక్షుల పరిశీలన. బి.వి పాలెం వద్ద బోటింగ్ కార్యకలాపాలు సూళ్లూరుపేటలో అన్ని వాటాదారులతో కూడిన సాంప్రదాయ వంటల పోటీ సూళ్లూరుపేటలో సాహస కార్యక్రమాలు నేలపట్టు, అటకానితిప్ప, బి.వి పాలెం మరియు సూళ్లూరుపేట సందర్శనల కోసం ఉచిత బస్సు సేవలు పైన తెలిపిన రోజువారి కార్యక్రమాల అన్నిటిని వీక్షించేందుకువచ్చు సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సీసీ కెమెరాల ద్వారా, డ్రోన్ల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ వారిచే ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను చూడటానికి వచ్చు ప్రజలందరికీ అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ ను తిలకించేందుకు ప్రజలలో అవగాహన కల్పించి వారందరిని వచ్చేటట్లు చూడాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొని ఫ్లెమింగో ఫెస్టివల్ -2025ను పండగ వాతావరణంలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ధ్యానంతో ఆరోగ్యమైన జీవితం

విశాలాంధ్ర-కోట: ధ్యానంతో ఆరోగ్యమంతమైన జీవితం పొందవచ్చని నాయుడుపేటకు చెందిన ప్రముఖ పిరమిడ్ మాస్టర్ మైత్రేయ బుద్ధ పిరమిడ్ ధ్యాన ఆశ్రమ నిర్వాహకులు రాఘవేంద్ర పేర్కొన్నారు. అలాగే మానవ మనుగడ ధ్యానమార్గం వైపు పయనించడం ద్వారా ప్రశాంతమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు అవకాశం ఉంటుందన్నారు. కోట పట్టణంలోని కోటమ్మతల్లి ఆలయంలో ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 41 రోజు పాటు పిరమిడ్స్ స్పిరిచువల్ సొసైటీ ద్వారా జరగనున్న శ్వాస మీద ధ్యాస అనే ధ్యాన ప్రక్రియ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.ముందుగా పిరమిడ్ మాస్టర్లు రాఘవేంద్ర, సుబ్బారెడ్డి, బాలసుబ్రహ్మణ్యం లను శాలువాలతో ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా ధ్యాన మార్గం గురించి, ధ్యానంవల్ల కలిగే ప్రయోజలగురించి వివరించారు. ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు ఉదయం 6గంటల నుంచి 7 గంటల వరకు జరిగే ధ్యాన శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు సుబ్బారెడ్డి, బాల సుబ్రహ్మణ్యం, పెళ్లూరు కోటేశ్వర రెడ్డి, అల్లం రమణయ్య, ఆవుల సుబ్బయ్య, రాయపు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రయాగ్ రాజ్‌లో గంగా హారతి సమర్పణ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: మహా కుంభ మేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ లోని దశాశ్వమేధ ఘాట్ లో అర్చకులు శుక్రవారం సాయంత్రం గంగా హారతి సమర్పించారు. ముందుగా శ్రీవారి నమూనా ఆలయం నుండి శ్రీ శ్రీనివాస స్వామిని దశాశ్వమేధ ఘాట్ వద్దకు మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణ నడుమ వేంచేపు చేసి గంగా నదీ తీరంలో హారతి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, డిప్యూటీ ఈవో గుణ భూషణ్ రెడ్డి, సుపరింటెండెంట్ గురు రాజ్ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భార్యను వేధించిన కేసులో భర్తకు జైలు శిక్ష

విశాలాంధ్ర-గూడూరు: భార్యను వేధించిన కేసులో భర్తకు ఆరు నెలలు జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా గూడూరు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ లోకనాథం విధించారు. 2016 సంవత్సరంలో తిప్పారుపాడు గ్రామానికి చెందిన బొడ్డు ప్రసన్న కుమారి తన భర్త సురేంద్ర వేధిస్తున్నాడని గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు వరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దీంతో గూడూరు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ విచారణ జరిపి సురేంద్రకు ఆరు నెలల జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానాను విధిస్తూ తీర్పునిచ్చారు. బాధితురాలి తరఫున ఏపీపి లక్ష్మి నారాయణ కేసు వాదించారు.

బిజెపి నాయకుడు కోల్లా చిట్టి బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుడిపాల: బిజెపి నాయకుడు కోల్లా చిట్టిబాబు పుట్టినరోజు సందర్భంగా గుడిపాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో బిజెపి టిడిపి జనసేన పార్టీలు నాయకులు మండల ఆధ్వర్యంలో కోల్లా చిట్టిబాబు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు కోల్లా చిట్టిబాబుకు గజమాలలు వేసి సాలువలు కప్పి బాణ సంచార పేల్చి వేడుకల మధ్య కేక్ కట్ చేసి కార్యకర్తలకు ప్రజలకు కేక్‌ను అందించారు. కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 302 ద్వారా పదోన్నతులు చేపట్టాలి

విశాలాంధ్ర- పీలేరు: జీవో నెంబర్ 302 ద్వారా పదోన్నతులు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలని డి.పి.సి.జి.ఎల్.ఏ రాష్ట్ర (డి.పి.సి.జి.ఎల్.ఏ) అధ్యక్షులు డాక్టర్ గురవయ్య, రాష్ట్ర జనరల్ సెక్రటరీ దేవరకొండ మురళీధర్ లు కోరారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతూ ముఖ్యమంత్రి స్పందించాలి రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయుటకు మన విజనరీ ముఖ్యమంత్రివర్యులునారా చంద్రబాబునాయుడు 1998లో ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేయు అర్హత గల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇచ్చి జూనియర్ లెక్చరర్స్ గా నియమించారు .అప్పటినుండి ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తూ రెగ్యులరైజ్ అయి ప్రొబేషన్ డిక్లేర్ చేయబడి అధ్యాపకులు జీవో నెంబర్ 302 ద్వారా ఉమ్మడి సీనియారిటీ ప్రాతిపదికన ప్రిన్సిపాల్ గాను ,డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగాను ప్రమోషన్ పొందుతూ ఉన్నారు. 2005, 2008, 2011, 2013, 2018 సంవత్సరాలలో ఈ విధంగా ప్రమోషన్ పొందిన అధ్యాపకులు ప్రిన్సిపాల్ గాను, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారులుగాను, జిల్లా వృత్తి విద్యా అధికారులుగాను, రీజనల్ జాయిన్ డైరెక్టర్లుగాను, బోర్డులో వివిధ పదవులలో పనిచేస్తున్నారు. కొంతమంది ఆ పదవులలో పదవి విరమణ కూడా చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో 2019 నుండి 2024 వరకు ఒక్క ప్రమోషన్ కూడా ఇవ్వలేదు. కానీ హడావుడిగా ఎలక్షన్ కోడ్ వచ్చిన ముందు రోజు అనగా మార్చి 15న డిపిసి అధ్యాపకులను పక్కనపెట్టి సర్వీస్ రూల్స్ తుంగలో తొక్కి, 302 జీవోను అతిక్రమించి ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా ,సీనియారిటీ లిస్టును బయట పెట్టకుండా, అభ్యర్థుల సర్వీస్ వెరిఫికేషన్ చేయకుండా ,అనర్హులైన వారికి మరియు డైరెక్ట్ రిక్రూట్మెంట్ వారికి 197 మందికి మార్చ్ 15 న అడ్డదారిలో ప్రమోషన్ ఇచ్చారు. జీవో నెంబర్ 302 కు సంబంధించి సీనియార్టీ లిస్టుపై ఎటువంటి కేసులు లేకున్నా నిర్లక్ష్యం చేసి ఒకే వర్గానికి ప్రమోషన్లు కట్టిపెట్టారు . ఎలక్షన్ కోడ్ రావడంతో ప్రమోషన్లు కోర్టులో కొట్టివేసిన లెక్క చేయక ప్రమోషన్ ప్రక్రియను కొనసాగించారు. ప్రమోషన్ ప్యానెల్ ఇయర్ 31ఆగష్టు న ముగిసినప్పటికి డిసెంబర్ నెల లో 38 మంది జూనియర్స్ కు ప్రిన్సిపాల్ గా పదోన్నతి కల్పించారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పెద్దలకు, నాయకులకు, అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా, న్యాయం చేయమని కోరినా అధికారులు లెక్కచేయక ప్రమోషన్ ప్రక్రియను కొనసాగిస్తూనే ఉన్నారు. 25 ఏళ్లు సర్వీస్ కలిగి, పదవీ విరమణకు దగ్గరగా ఉన్న అధ్యాపకుల ఆందోళనను గుర్తించక తీవ్ర వ్యాకులతకు గురి చేయుచున్నారు .ఈ అన్యాయాన్ని సరిదిద్ది, అక్రమ ప్రమోషన్లను రద్దుచేసి మాకు న్యాయం చేయాలని శాంతియుతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి డిపిసి జిజేఎల్ఏ అధ్యాపక బృందం మౌన సత్యాగ్రహ దీక్ష చేపడుతుంది. కేవలం ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి సత్వరం డిపిసి అధ్యాపకులకు న్యాయం జరుగుటకు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుటకు విజయవాడ లో ఇంటర్మీడియట్ కమీషనర్ కార్యాలయం ఎదుట 22న డీపీసీ అధ్యాపకులు ఒకరోజు సత్యాగ్రహ మౌన దీక్ష చేపట్టడం జరుగుతుంది న్యాయాన్ని అర్థిస్తూ అన్ని వర్గాల మద్దతు కోరుతోంది అని డి.పి.సి.జి.ఎల్.ఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గురవయ్య, రాష్ట్ర జనరల్ సెక్రటరీ దేవరకొండ మురళీధర్ పేర్కొన్నారు.

షీ సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ వీక్ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర-పీలేరు: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం అన్నమయ్య జిల్లా వారి ఆదేశాలతో షీ సంస్థ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న యూత్ ఫర్ పీస్ డే కార్యక్రమం ఈరోజు పీలేరు లోని తిరుపతి రోడ్డు కోటపల్లి సర్కిల్లో ఉన్న షీ దివ్య యోగ విద్యాలయం లో మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.ఎస్.లక్ష్మి మరియు షీ సంస్థ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు పత్రికాముఖంగా తెలియజేశారు. యువతకు ప్రశాంతతను చేకూర్చే విధంగా యోగా ఏ విధంగా సహాయ పడుతుందో తెలియజేశారు.

తిరుపతి జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-తిరుపతి జిల్లా ఇన్చార్జి ఎస్పీ వివిఎన్ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి ఆర్థిక చేయూత అందిస్తూ సానుకూల చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ వి ఎన్ మణికంఠ చందోలు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, పోలీసు కుటుంబాలకు తన సానుభూతిని తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమం ఎల్లప్పుడూ తమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుళ్లు విజయకుమార్ నాయక్, బి.లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాసులు వీరి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.3 లక్షల చెక్కులను అందజేశారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 10 మంది హోంగార్డులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.4,999 చొప్పున మొత్తం రూ.49,990 చెక్కులు అందజేశారు. వీరు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నరు. తిరుపతి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన), రవి మనోహరాచారి (శాంతి భద్రతలు) హోంగార్డ్స్ ఆర్.ఐ. పోతులురాజు, దివంగత పోలీసు కుటుంబ సభ్యులు, సదరు హోంగార్డులు పాల్గొన్నరు.

స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ ను విజయవంతం చేయండి

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ ను విజయవంతం చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర - స్వచ్ దివస్ కార్యక్రమం నిర్వహణపై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేకమైన పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. స్వచ్ఛాంధ్ర - స్వచ్ దివస్ కార్యక్రమం లో భాగంగా ఏప్రిల్ 2025 లోపు ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించేలా చేయడం, అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. నూతన సంవత్సరంలో క్లీన్ స్టార్ట్ అనే థీమ్ మన ఇల్లు, మన ఆఫీసు, సచివాలయాలు, బస్టాండ్లు, పరిసరాల పరిశుభ్రత పాటించడం చేయాలని అన్నారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం, సచివాలయాలు, ప్రకాశం పార్క్, శెట్టిపల్లి తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్నారు. మూడవ శనివారం ప్రకాశం పార్కులో పరిశుభ్రత పనులు చేసి, మానవహారం ఏర్పాటు చేస్తామని, శెట్టిపల్లి లో పెద్ద చెత్తకుప్పను తొలగించి చెట్లు నాటే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఆటోలు సక్రమంగా రావడం లేదని, మురుగు కాలువలు శుభ్రం చేయించాలని ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ నెలాఖరులోపు అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరుగా తమ సిబ్బందికి ఇవ్వాలని, కాలువల్లో వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, తదితరులు ఉన్నారు.

ఊపిరి పీల్చుకున్న విశాఖ ఉక్కు: టిడిపి బిసి విభాగం నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గత ఐదు సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలకు గురైన విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం నేడు ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడంతో విశాఖ ఉక్కు ఊపిరి పీల్చుకున్నదని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు... అన్న నినాదాన్ని నిజం చేస్తూ, చెప్పిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి ఫలితంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,440 కోట్లతో ఆర్థిక ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి సంతోషకరమైన విషయం అని హర్షం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఊపిరి పోసిన కేంద్రం, నాడు 1999లో కూడా స్వర్గీయ వాజ్ పాయ్ ప్రభుత్వాన్ని ఒప్పించి విశాఖ స్టీల్‌కు ఆర్థిక ప్యాకేజీ తెచ్చి ఉపిరి పోసిన చంద్రబాబు, నేడు మళ్ళీ ప్రధాని మోడీకి ఆంధ్రుల సెంటిమెంట్ వివరించి, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆపించి, ఆర్థిక ప్యాకేజీ వచ్చేలా చేసిన చంద్రబాబుకి తెలుగుజాతి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన విశాఖ ఉక్కు కర్మాగారం ఎంతోమంది త్యాగధనుల పోరాటాల ఫలితంగా స్థాపించబడిందని గుర్తు చేశారు. గత 5 ఏళ్ళుగా నాటి వైసీపీ ప్రభుత్వ కుట్రలు చేధించి, ప్రజల భాగస్వామ్యంతో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఉద్యమాలు చేసిన తెలుగుదేశం పార్టీ యొక్క విజ్ఞప్తులను నేడు ఎన్డీయే కూటమి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో గల అన్ని ఇతర పక్షాలు మళ్ళీ విశాఖ ఉక్కుకి ఊపిరి పోశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, మణి, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

పకడ్బందీగా ఏర్పాట్లు - అధికారులకు కలెక్టర్ దిశ నిర్దేశం

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : 76 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా నిర్వహించుటకు పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ మణికంఠ చందోలు, జెసి శుభం బన్సల్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య తదితర సంబంధిత అధికారులతో కలిసి ఈ నెల 26 న నిర్వహించనున్న 76 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి అధికారులతో జూమ్ సమావే శము నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని పూర్తి పర్యవేక్షణ ఆర్డిఓ చేయాలని, గ్రౌండ్ నందు బందోబస్తు, జెండా వందనం, స్టేజ్ డెకరేషన్ ను, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, సీటింగ్ ఏర్పాట్లను అర్బన్ తహశీల్దార్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం, అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డిఎం హెచ్ఓ, పారిశుద్ధ్యం, త్రాగునీరు ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్ మరియు శకటాలను సంబంధిత శాఖలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ శాఖలు సాధించిన ప్రగతి నివేదికను క్రోడీకరించి స్పీచ్ నోట్ రూపొం దించడం, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఏర్పాటను సమాచార పౌర సం బంధాల శాఖ పర్యవేక్షించాలని, వివిధ శాఖలలో పనిచేసిన వారి నైపుణ్యాల ను గుర్తించి జాబితాను వెంటనే కలెక్టర్ కార్యాలయమునకు పంపించాలన్నారు. ఏపీ ఎస్పీడీ సీఎల్ నిరంతర పవర్ సప్లై ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఎవ్వరికి కేటాయించిన పనులను వారు సక్రమంగా నిర్వహిం చాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ నందు డిఆర్ఓ నరసింహులు కలెక్టరేట్ ఏవో భారతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోటు షికారు చేసిన జిల్లా ఇంచార్జ్ ఎస్పీ, జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - తడ : శనివారం నుండి మూడు రోజులు పాటు నిర్వ హించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్ల ను పరిశీలించేందుకు శు క్రవారం జిల్లా ఇంచార్జ్ ఎస్పి మణికంఠ, జాయి ంట్ కలెక్టర్ భన్సాల్ లు భీములవారిపాలెం పడవల రేవును సందర్శించారు ఈ సందర్భంగా వారు పులికాట్ పడవల రేవు నుండి కొంత దూరం లైఫ్ జాకెట్ లను ధరించి పులికాట్ లో ప్రయాణించి, పులికాట్ సరస్సు అందాలను వీక్షిస్తూ పులికాట్ సరస్సులోతు గురించి స్థానికనా యకులను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా స్థానిక అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. పులికాట్ సరస్సు ఒడ్డున పర్యాటకుల కొరకు ఏర్పాటు చేసిన ఏర్పాట్లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి స్థానిక అధికారులతో చర్చించారు.వీరి వెంట సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ , తడ తాసిల్దార్ శరత్ బాబు ,తడ ఎస్సై కొండపనాయుడు స్థానిక తెలుగుదేశం నాయకులు బొమ్మన శ్రీధర్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

వైకుంఠ ద్వార దర్శన ఎస్ఎస్డి టోకెన్లు పూర్తి : టిటిడి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : జనవరి 20 వ తేదీన దర్శనానికి తిరుపతి లో ఎస్ఎస్డి టోకెన్లు ఇవ్వబడవు తిరుమల ఆలయంలో వైకుంఠ ద్వార దర్శ నం జనవరి 19వ తేదీ చివరి రోజు కోసం జారీ చేసే సర్వదర్శనం టోకెన్ల జారీ శుక్రవారం (జనవరి 17)తో పూర్తి అయ్యింది.జనవరి 20న శ్రీవారి దర్శనం కోరే భక్తులు సర్వ దర్శనం క్యూ లైన్‌లో చేరుకుని మాత్రమే శ్రీవారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. జనవరి 19న వైకుంఠ ద్వార దర్శనం ముగియడంతో పాటు, ఆదివారం రానుండడంతో భక్తుల రద్దీ అధికం కానుండడంతో జనవరి 20వ తేదీన సర్వదర్శనం భక్తులు క్యూలైన్లు లోకి వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. జనవరి 20 వ తేదీ దర్శనానికి గాను ముందు రోజు అనగా 19న ఆఫ్‌లైన్‌లో శ్రీ వాణి టిక్కెట్లు జారీ చేయబడవు. అదేవిధంగా, జనవరి 20న ప్రోటోకాల్ మినహా బ్రేక్ దర్శనాలు రద్దు చేయ డమైనది. ఇందువలన ముందు రోజు అనగా 19న విఐపి బ్రేక్ దర్శనం కోసం ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. పైన పేర్కొన్న సూచనలను దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందిం చుకుని టిటిడికి సహకరించాలని కోరడమైనది.

ఫ్లెమింగో ఫెస్టివల్ 2025- ప్రకృతి, సంస్కృతి, జీవవైవిధ్యాల మహోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

రేపు ఉదయం 9 గంటలకు ప్రారంభం, ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో తప్పకుండారావాలి : కలెక్టర్

ఫెస్టివల్‌ని 18, 19, 20 తేదీలలో మూడు రోజులు పండగ వాతావరణంలో విజయవంతం చేద్దాం : ఎంఎల్ఏ నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఫ్లెమింగో ఫెస్టివల్ 2025- ప్రకృతి, సంస్కృతి, జీవవైవిధ్యాల మహోత్సవాన్ని ఈనెల 18,19 మరియు 20 తేదీలలో ఘనంగా నిర్వహించడం జరుగుతందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం సూళ్లూరుపేట పులికాట్ సర స్సు, అటకాని దిబ్బ ఏర్పాట్లు పరిశీలన అనంతరం గవర్నమెంట్ జూని యర్ కాలేజ్ నందు ప్రారంబోత్సవం మరియు ముగింపు కార్యక్రమంకు సంబంధించిన వేదిక ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎమ్మెల్యే నెలవెల విజయశ్రీ తో కలసి జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సుమారుగా 4 సంవత్సరాల తర్వాత మనం ఫ్లెమింగో ఫెస్టివల్ -2025 నిర్వహించుకోవడం జరుగు తుందని తెలి పారు. గత నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాకు విచ్చేసినప్పుడు ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పునఃప్రారంభి ంచా లని ఆదేశాలు జారీ చేశారని, అందులో భాగంగా జనవరి 18,19,20 తేదీల్లో ఫ్లెమిం గో ఫెస్టివల్‌ను పెద్ద ఎత్తున నిర్వహిం చుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం సూళ్ళూరుపేట నియోజకవ ర్గంలోని 5 ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దొరవారి సత్రం మండలం నేలపట్టు, సూళ్ళూరుపేటలో అటకానితిప్ప, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు ప్రారంబోత్సవం, ముగింపు కార్యక్రమం ఇక్కడే నిర్వహించ బడుతుందని తెలిపారు. అడ్వెంచర్, స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ సిటీ నుండి, షార్ నుండి స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బి.వి.పాలెం బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సారి కొత్తగా శ్రీ సిటీ వారి సౌజన్యంతో శ్రీ సిటీ లో దేశ నలుమూలల నుండి అటవీ సంప దకు సంబంధించి తడినే లల్లో వచ్చే పక్షుల పరిశేలించే ఎన్జిఓలు, ఐఐటి తిరుపతి, ఐఐఎస్ఇఆర్, బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ, పారిశ్రామికవేత్తలను అందరినీ తీసుకొచ్చి ఫ్లెమింగో పక్షుల అభయా రణ్యం,పులికాట్ పక్షుల అభయారణ్యం గురించి అవగాహన కల్పించ డం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ సరస్సు ద్వారా ఎంతో మంది మత్స్యకా రులు ఆధారపడి ఉన్నారని, వారి జీవనోపాధిని పెంచాలని అన్నారు. అభయారణ్యంపై ఆధారపడిన, వైజ్ఞానిక సమాజం, స్థానిక సమాజం పట్ల ప్రజలకు, పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. రేపు ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంబోత్సవం కానున్న దని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా టూరిజం మంత్రి విచ్చేయనున్నారని, మూడు రోజులు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రులు రానున్నారన్నారని. తిరుపతి జిల్లా నుండి సమీపంలోని నెల్లూరు,చిత్తూరు జిల్లాల నుండి ప్రజా ప్రతినిధులు అదేవిధంగా ఈ పండుగకు తమిళనాడుతో పాటు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారని, ఇప్పటికే సోషల్ మీడియాలో సందడి నెలకొందని, ప్రజలందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని పారిశుద్ధ్యం, ఆహారం మొ దలైన అన్ని రకాల ఏర్పాట్లు చేసామన్నారు. పిల్లలు మరియు పెద్దలతో వచ్చి తిరుపతి జిల్లా అతిధ్యాన్ని అందిపుచ్చుకోవాలని తెలి పారు. పక్షులను వీక్షించడానికి సందర్శకుల కోసం అటవీశాఖ, టూరిజం శాఖ ద్వారా గైడ్‌లు మరియు పక్షులను వీక్షించడానికి బైనాక్యులర్‌లను ఏర్పా టు చేసామని తెలిపారు. అన్ని చూసి అవగాహన పెంచుకొని ఈ పక్షుల ను రక్షించడంలో మీరు భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నామన్నారు. ఈ మూడు రోజు పిల్లలు, కుటుంబంతో వచ్చి జిల్లా యంత్రాంగం ఇక్క డ అందించిన సౌకర్యాలను ఆస్వాదిం చాలన్నారు. సిసిటివి కెమె రాలు, డ్రోన్లు, క్రౌడ్ మేనేజ్మెంట్ కి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారి. నెలపట్టు, పులికాట్ సరస్సు ల పై అవగాహన కలిగిఉండాలని తెలిపారు. ఎంఎల్ఏ నెలవల విజయశ్రీ మాట్లాడు తూ.. గత నాలుగు సంవత్సరాలుగా జరగని ఫ్లెమింగో ఫెస్టివల్ ని ఈ సంవత్సరం జనవరి 18, 19, 20 తేదీలలో మూడు రోజులు ఘనంగా పండగ వాతావ రణంలో జరుపుకోవాలని మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ సహకారంతో ఫ్లెమింగో ఫెస్టి వల్‌ని జరుపుకోబోతు న్నామ న్నారు.. నియోజకవర్గంలో 5 ప్రాంతాల లో ఏర్పాటు చేసామని ప్రజలు అందరు సహకరించి ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరుగ కుండా అధికా రులకు సహకరించి ఫ్లెమిం గో ఫెస్టివల్‌ను బందు మిత్రులతో కలిసి విజయంతం చేయాలని తెలి పారు. ఈ కార్యక్ర మంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆర్డిఓ కిరణ్మయి, సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వేదిక ఇన్చార్జి డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ దరఖాస్తు దారులకీ హెల్మెట్ పై అవగాహన

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : జిల్లా రవాణా శాఖాధికారి తిరుపతి కార్యాలయంలో లైసెన్స్ దరఖాస్తులకు హాజరైన దరఖాస్తు దారులం దరికీ హెల్మెట్ ధరించడం పై రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగాజిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడు తూ మోటర్ వాహనాల చట్టం 1988 సెక్షన్ 129 ప్రకారం ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదా రుడు, అతని వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ను ధరించాలని, మోటార్ వాహన చట్టం రూలు 138(ఎఫ్) ప్రకారం డీలర్ ద్విచక్ర వాహన అమ్మేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ తో పాటు వాహనాన్ని అమ్మ వలెనని ఆ విషయంపై అందరికీ అవగాహన కల్పించలని అన్నారు.మోటర్ వాహ నాలు తనిఖీ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాల్ని పాటించేలా ఉండాలని, హెల్మెట్ ధారణ విధివిధానాలని ప్రదర్శించి వివరిం చారు. మోటర్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు నిర్దేశిం చారని హెల్మెట్ ధరించేలా కాకుండా హెల్మెట్ మీ సంక్షేమం, మీ కుటుంబ సంక్షేమం అనే విషయాన్ని గుర్తుంచకోవాలని అన్నారు. మోట రోహణలో తనిఖీ అధికారిని అతికానాజ్ మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం యమలోకానికి సోపానమని హెల్మెట్ ని బరువుగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలని దరఖాస్తుదారులకు తెలిపారు. తదుపరి ట్రాఫిక్ సిగ్నల్ సంబంధించిన కరపత్రాలు, హెల్మెట్ అవగాహనకు సంబంధించిన కరపత్రాలని వాహనదారులకి పంపిణీ చేశారు.

రేపు సనాతన సాదు సన్మాన సమ్మేళనం

- ఆర్‌హెచ్‌విఎస్‌చే డెహ్రాడూన్‌లో ఆధ్యాత్మిక సదస్సు

- తిరుపతి నుంచి అయోధ్య వరకు శ్రీరామ రథయాత్ర

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నుంచి అయోధ్య వరకు శ్రీ రథ యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో రేపు డెహ్రాడూన్ లో ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించి హిందూ సనాతన సాధువులను ఘనంగా సన్మానిం చనున్నట్లు తొండల దిన్నెకు చెందిన శ్రీ రామానంద సరస్వతి మహారాజ్ తెలిపారు. శుక్రవారం డెహ్రాడూన్ లోని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సన్మాన సభ సమావేశ పత్రాన్ని ఆర్ హెచ్ వి ఎస్ ప్రతినిధులు సంజయ్ గర్గ్, లోకేష్ సింగ్, పూజా సింగ్, సీమ సింగ్, గౌరవ్ జాన్, వినయ్ ప్రజాపత్ నితిన్ జైన్, హరీష్ బిజులవాన్, సిబ్బే శేషు వాన, సుకుమార్ రాజు లు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ భావజాలాలను, ఆధ్యాత్మికతను, సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత నేటి యువతీ యువకులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు సాధు పుంగవులను ఘనంగా సన్మానించనున్నట్లు వారు పేర్కొన్నారు. మార్చి నెలలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతి నుంచి అయోధ్య వరకు 45 రోజులపాటు శ్రీరామరథ యాత్రను భక్తిశ్ర ద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఊరువాడలలో శ్రీరామ నామ భజనలతో శ్రీరామ జెండాను ప్రతి ఇంటి పై ఎగుర వేసేలా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఉత్తరాఖండకు చెందిన ప్రముఖులు వినోద్ చమౌళి, ఖజాందాస్, అనిల్ గుప్తా, పండిత్ సుభాష్ జోషి, విపిన్ జోషి లతోపా టు వైదేహి వల్లభ శరన్ మహారాజ్, రమేష్ చంద్ర ద్వివేది, నవీన్ చంద్ర శుక్ల, కల్కేజీ, బాపూజీ, రాములుజి, రవీంద్రపురి, క్రిష్ణగిరి, కృష్ణ కిషోర్, సుకుమార్‌రాజులుహాజరుకానున్నట్లుగౌరవ్ జైన్, పూజ సింగ్ తెలిపారు.